## అగ్నిప్రమాద బాధితులకు అండగా మంత్రి నారాయణ, వ్యాపారులకు ఆర్థిక భరోసా



**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త -వైద్యం :** సంతపేట మార్కెట్ వ్యాపారులకు మంత్రి నారాయణ అండగా నిలిచారు. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వారిని అక్కున చేర్చుకున్నారు. ఆర్థిక భరోసా కల్పించారు. అసెంబ్లీ సమావేశాలలో ఆయన బిజీగా ఉన్నప్పటికి, తనకు టీడీపీ నేతలు ఇచ్చిన సమాచారంతో క్లాత్ మార్కెట్ వ్యాపారులకు చేయూతనందించారు. సంతపేట మార్కెట్‌లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే మంత్రి నారాయణ టీడీపీ నేతలను అలర్ట్ చేశారు. వారు ఘటన స్థలానికి చేరుకుని స్థానిక టీడీపీ నాయకులకు సాయంతో మంటలను అదుపు చేశారు. అయితే ఈ ప్రమాదంలో దాదాపు 8 షాపులు అగ్నికి ఆహుతి అవ్వగా వారికి 50 వేలు లెక్కన ఆర్థిక సాయం ప్రకటించారు. అదే స్వల్పంగా దెబ్బతిన్న మరో 12 షాపులకు 25 వేల రూపాయల లెక్కన, పొగలతో బీటలు వచ్చిన మరో 30 షాపులకు పది వేల రూపాయలు లెక్కన మంత్రి నారాయణ ప్రకటించారు. యుద్ధ ప్రాతిపదికన కపిర శ్రీనివాసులు స్థానిక టీడీపీ నాయకుల సాయంతో మరో లక్ష రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు. వారికి ముందుగా బియ్యం బస్తాలు, దుస్తులను అందజేశారు. వారికి ముందుగా బియ్యం బస్తాలు, దుస్తులను అందజేశారు. బాధితులు మంత్రి నారాయణకు స్థానిక టీడీపీ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో తమను ఆదుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు.. టీడీపీ ముఖ్య నేతలు నాయకులు పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేట లో వైద్య శిబిరాలు



**బిట్రగుంట సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా విశ్వనాథ రావు పేట 1 నందు వైద్యశిబిరం శని వారం నిర్వహిం చడం జరిగింది. నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, గుండె సంబం ధిత వ్యాధులకి సంబంధి ంచిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిం చడం జరిగింది. గర్భవతులకు పౌష్టికాహారం, కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. 51 మంది వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగింది. ఐసిడిఎస్ సిబ్బంది పౌష్టికాహారం కి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. గర్భవతులకు పౌష్టికాహారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోగోలు మండలం టీడీపీ అధ్యక్షులు మాలేపాటి. నాగేశ్వర రావు , సర్పంచ్ గందూరి.మంజుల , మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నజిమున్నిసా, పిహెచ్ఎన్ పద్మావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమవతి, పంచాయతీ కార్యదర్శి జాలయ్య,కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్స్(ఎమ్ఎల్‌హెచ్‌పిఎస్) , ఏఎన్ఎమ్ఎస్ ఆషా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, 104 ఎమ్ఎమ్‌యూ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈరోజు కొత్తూరు గ్రామం నందు కూడా స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. 57 మంది ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గందూరి.మంజుల బంక. జయరాజ్ ,నరసింహారావు ఎల్. సుదీర్ బాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.2909/2025 న నాగులవరం మరియు జె.పి గూడూరు నందు స్వస్త్ నారి శష క్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది.

## సర్వసభలో ముఖాముఖి సమావేశం



**విడవలూరు,సెప్టెంబర్ 27 ప్రభాత వార్త:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వ సభ సమావేశం స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు మండలంలో ఉన్నాయి వాటిపై అధికారులు దృష్టి సారించాలని తెలి పారు. విడవలూరు సొసైటీ చైర్మన్ పొన్నలూ రు పురంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఆర్ అండ్ బి రోడ్డు ఇరువైపులా ఆక్రమణకు గురై, పై అధికారుల ఆదేశాలతో ఇటీవల తొలగించడం జరిగింది. కానీ కొన్నిచోట్ల మాత్రమే పూర్తిగా ఆక్రమణ తొలగించి కొన్నిచోట్ల తొలగించకపోవడం ఏమిటని ఆర్ అండ్ బి జేఈ ని ప్రశ్నించారు. దీంతో ఆర్ అండ్ బి జేఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ పంచాయతీకి తెలియపరుస్తాంవారి వద్ద నుండి వచ్చిన నివేదికను పై అధికారులకు తెలియపరచి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖ అధికారులు జరిగిన, జరగవలసిన పనుల గురించి సర్వసభలో వెల్లడించారు. తహసిల్దార్ చంద్రశేఖర్,ఎంపీపీ ఏకొల్లు శేషమ్మ, ఉప ఎంపీపీ ఆవుల శ్రీనివాసులు,కోఆప్షన్ నెంబర్ ఎస్ కే రఫీ, ఎంపీటీసీలు, సర్పంచులు, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్జీవో హోమ్‌లో కామ్రేడ్ సుధాకర్ ప్రసాద్ వర్ధంతి వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కామ్రేడ్ సుధాకర్ ప్రసాద్ 24వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఏపీఎన్జీవో హోం దర్గామిట్ట నెల్లూరు నందు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎన్‌జిజిఓస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందారిపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ అసోసియేట్ అధ్యక్షులు నంది మండలం ఆంజనేయ వర్మ జిల్లా ట్రెజరర్ వి ఎం వి ప్రసాద్ రెడ్డి ఆర్గనైజ్ సెక్రెటరీ లక్కాకుల పెంచలయ్య జిల్లా ఉపాధ్యక్షులు పి కిరణ్ కుమార్ డి కృష్ణంరాజు జాయింట్ సెక్రెటరీ ఎం కృష్ణ కుమార్ నగర అధ్యక్షులు చిలక రామకృష్ణారెడ్డి మురళి రాజు మహిళా చైర్పర్సన్ చిన్నమ్మ నివాళులు అర్పించారు.

## సంతాన లక్ష్మీ అలంకారంలో శ్రీ కామాక్షిదేవి



**సంగం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షి సమేత సంగమేశ్వరస్వామి సన్నిధిలో శ్రీ కామాక్షిదేవి అమ్మవారు సంతాన లక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా కీర్తిశేషులు కాలబ బలరామ్‌రెడ్డి ధర్మపత్ని రమణమ్మ జ్ఞాపకార్థం కుమారుడు తిరుపతిరెడ్డి వ్యవహరించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వక్ఫ్ స్థలాలను కాపాడటమే చైర్మన్ అబ్దుల్ అజీజ్ అజెండా



**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త -వైద్యం** ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు నెల్లూరు నగరంలోని పరమేశ్వరి నగర్‌లో గల 13.33 ఎకరాల జామియా మసీదుకు చెందిన వక్ఫ్ స్థలాన్ని వక్ఫ్‌బోర్డు అధికారులు రెవెన్యూ అదికారులతో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు అధికారులు హుస్సేన్, ఖుద్దుస్ మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు 13.33 ఎకరాల భూమి అలానే ఉందా లేదా ఏదైనా అన్యాక్రాంతం అయిందా అని తెలుసుకునేందుకు సర్వే చేపట్టామని సర్వే అనంతరం జంగిల్ క్లియరెన్స్ చేపడతామని, వక్ఫ్ స్థలాన్ని అభివృద్ధి చేసి ముస్లిం సమాజానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకునేందుకు అబ్దుల్ అజీజ్ ప్రత్యేక శ్రద్ధ వహించారని, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 28 ప్రదేశాల్లో తాలిం ఏ హునర్ పేరుతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ప్రారంభిస్తున్నారని తెలిపారు. గజం భూమి కూడా అన్యాక్రాంతం కాకుండా కాపాడటమే అబ్దుల్ అజీజ్ ఉద్దేశమని వక్ఫ్‌బోర్డు అధికారులు తెలిపారు. అనంతరం ముస్లిం నాయకులు జాఫర్ షరీఫ్ హయాత్ బాబా మీడియాతో మాట్లాడారు. మునీర్, జవాదుల్లా ఖాన్, షకీల్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల పరిస్థితి చాల దారుణంగా తయారైందని అన్నారు.వాలంటీర్లను తొలగించి ఆ పనులు అన్నింటిని సచివాలయ ఉద్యోగులతో చేయిస్తున్నారని, దీంతో సచివాలయ ఉద్యోగులకు పనిభారం ఎక్కువైందన్నారు.రోజుకో సర్వేపేరుతో,సచివాలయ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని, దీంతో ఒత్తిడి, అధిక పని భారం తట్టుకోలేక, సచివాలయ ఉద్యోగుల ఈ మధ్యకాలంలో రోడ్డు ఎక్కి, 15 రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలి పారు.లక్షకి పైగా ఉద్యోగులు రోడ్డెక్కి నిరసన తెలియజేస్తుంటే, ప్రభుత్వం వారిని పట్టించుకునే, పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రభుత్వం తక్షణమే స్పందించి, సచివా లయ ఉద్యోగుల సమస్యలపై వారితో చర్చలు జరపాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు వాలంటీర్ల పనులు అప్పగించడాన్ని తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సచివాలయ ఉద్యోగులకు 2 నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అమలవుతున్న రికార్డ్ అసిస్టెంట్ కేడర్ ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్‌కు మార్పు చేయాలన్నారు.గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు అన్ని విభాగాల వారీగా ప్రమోషన్ చానల్స్ ఏర్పాటు చేసి, జిల్లాల వారిగా సీనియారిటీ జాబితా విడుదల చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.

## ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం



**దగదర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** దగదర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తడకలూరు గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ టి.అలేఖ్య ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన స్వస్థ్ నారీ- సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.అలేఖ్య మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం, ప్రస్తుతం కలుషితమైన ఆహార పదార్థాలు తినడం ద్వారా మహిళలు అనేక అనారోగ్య సమస్యల భారిన పడుతున్నారని ప్రభుత్వం వారు నిర్వహించే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చుని, ఇంట్లో మహిళలు ఆరోగ్యంగా ఉంటే తద్వారా ఇల్లు, గ్రామం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు. గతంలో క్యాన్సర్ పేషెంట్లు అరుదుగా ఉండే వారిని కానీ ప్రస్తుతం గ్రామాలలో అనేక మంది క్యాన్సర్ భారిన పడుతున్నట్లు తాను గమనించాలని ఈ పరిస్థితుల నుండి బయటపడేందుకు తరచుగా వైద్య ఆరోగ్యశాఖ వారు నిర్వహించే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొనుట ద్వారా ఆదిలోనే ఈ వ్యాధి నుంచి బయటపడవచ్చుని, సమాజంలో బాల్య వివాహాలను అరికట్టుట ద్వారా స్త్రీలకు కలిగే అనేక రుగ్మతల నుండి కాపాడవచ్చుని, పౌష్టికాహార ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జలదంకి శ్రీహరినాయుడు, ఎన్.కొండారెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, చంద్రశేఖర్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్. జే.వాణి ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఎంఎల్‌హెచ్‌పీలు ఎం.విజయలక్ష్మీ, పి.గోపి, కే.శాలిని, హెల్త్ అసిస్టెంట్ సీహెచ్ రవీంద్ర, జి.విజయ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## గుడినరవ రైతు సేవ కేంద్రానికి 18 టన్నులు యూరియా



**ఉదయగిరి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని గుడి నర్వ గ్రామ రైతు సేవ కేంద్రానికి 18 టన్నుల యూరియా వచ్చిందని ఏవో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవ కేంద్రానికి 400 బస్తాలు కావున ప్రతి ఒక్కరూ పట్టాదారు పాస్ పుస్తకం లేదా వన్ బి తీసుకొని, ఆధార్ కార్డుతో గుడి నడవకు సోమవారం పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు తెలియజేయడమేమనగా గుడి నర్వ వెంగళరావు నగర్ గండిపాలెం, అప్ప సముద్రం గ్రామ రైతులకు ప్రాధాన్యం ఇవ్వబడును. ప్రతి ఒక్కరూ బస్తాకు రూ.266, 50 చొప్పున చిల్లర తీసుకొని రావలెను. ప్రతి ఒక్క రైతు తప్పకుండా పాస్ బుక్కు, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని ఏవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం



**వింజమూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం నేడు ఆదివారం నిర్వహించబడుతుందని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎంపీపీ అధ్యక్షులు జరిగే సమావేశంలో అన్ని మండల శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై చర్చిస్తారని తెలిపారు. అధ్యక్షుని అనుమతితో ఇతర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. కనుక మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి జడ్పీటీసీ సభ్యులు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## కావలి సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు



**కావలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ చైర్మన్ ఎ.గీతావాణి ఆదేశాల మేరకు మండల లీగల్ ఎయిడ్ మెంబరు ఐ.సాయిప్రసాద్ శనివారం కావాలి సబ్ జైలు నందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మాట్లాడారు ఖైదీలు చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి ప్రవర్తన తో నడచుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని ఖైదీలను కోరారు. ఖైదీలు నేర ప్రవృత్తికి దూరంగా వుండాలని, ప్రభుత్వం వారు అందించే ఉపాధి అవకాశాలు వినియోగించు కొని జైలు నుంచి బైటికి వెళ్లిన తర్వాత సమాజంలో గౌరవంగా జీవించాలని అక్కడ వున్న రిమాండు ఖైదీలకు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పియల్ సిహెచ్. అశోక్, జైలు సూపరిన్ డెంట్ చినసుబ్బయ్య, జైలు సిబ్బంది ఖైదీలు పాల్గొన్నారు.

## రాజ రాజేశ్వరి అలంకారంలో శ్రీ మహాలక్ష్మమ్మ



**అల్లూరు,సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** దసరా ఉత్సవాల్లో భాగంగా అల్లూరు తూర్పు వీధిలో వెలిసియున్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారు శనివారం రాజరాజేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం వేళ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని శాఖాంబరి రూపంలో విశేషంగా అలంకరించగా అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా గుండవరపు సుధాకర్ రెడ్డి దంపతులు వ్యవహరించారు.

## సోషల్ ఆడిట్ గ్రామసభలు

**వింజమూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు అవసరమైన గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. గ్రామ సభల వివరాలు 30వ తేదీ నుండి అక్టోబర్ 8వరకు నిర్వహిస్తారు. 30వ తేదీ రావిపాడు, 1వ తేదీ ఊటుకూరు, నల్లగొండ్ల, గుండేమడగల, 3వ తేదీ బుక్కాపురం, నాలుగవ తేదీ కాటేపల్లి, 7వ తేదీ కిష్టపురం, చాకలి కొండ, శంఖవరం, నందిగుంట, 8వ తేదీ వింజమూరు, జనార్ధనపురం పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఈ గ్రామసభల్లో ఉపాధి శ్రామికులు ఏమైనా అభ్యంతరాలను సందేహాలను తెలియజేయవచ్చని ఆయన తెలిపారు.

## మాలకొండ ఆదాయం రూ.12.4లక్షలు



**వలేటివారిపాలెంసెప్టెంబరు 27, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భక్తులుదర్శించుకున్నారు.తద్వారా స్వామి వారికి రూ.12,49,537ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ నరసింహాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.7,450లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.19,480లు, వివాహాల నిర్వహణ వలన రూ.18,000లు,తలనీలాలు టిక్కెట్లు వలన రూ.53,075లు,వాహనపూజల వలన రూ.5,260లు, ప్రత్యేక దర్శనం రూ.4,17,000లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.440లు,రూముల అద్దెలు వలనరూ.34,490లు,కవర్లు అమ్మకం వలన రూ.11,000లు,అన్నదానం నిమిత్తం రూ.3,89,235లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.2,85,075లు విరాళాలు 9,032లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు.రూ.4.3లక్షల వడ్రాణం బహుకరణ:మాలకొండ శ్రీలక్ష్మీఅమ్మవారికి శనివారం మండలంలోని ఉప్పలపాడుకు చెందిన దాత సోమినేని రవీంద్ర దంపతులు బంగారు ఆభరణమైన వడ్రాణాన్ని బహుకరించారు. ఈ మేరకు ఆలయ అధికారి చంద్రశేఖర్‌కు మాలకొండలో అందచేశారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రూ.4.3లక్షల విలువైన వడ్రాణాన్ని శ్రీస్వామివారికి సమర్పించి మొక్కుబడి తీర్చుకున్నట్లు తెలిపారు.

## భక్తుల అభిప్రాయాల మేరకే మాలకొండలో మార్పులు చేర్పులు పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** భక్తుల అభిప్రాయం మేరకు మాలకొండ దేవాలయంలో మార్పులు చేర్పులు ఉంటా యని స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు .శనివారం ఆయన మాలకొండలో ఈవో చంద్రశేఖర్‌తో కలిసి విలేకరులు సమావే శంలో మాట్లాడారు.ఇటీవల రీజనల్ జాయింట్ కమీషనర్ చంద్రశేఖర్ ఆజాద్ మాలకొండ సందర్శన సందర్భంగా సూచించిన మార్పులు నేపధ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై వ్యాఖ్యానించారు.భక్తుల మనోభావాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఆర్‌జేసీ కొన్ని మార్పులు సూచించారన్నారు.అయితే ఏ మార్పు అయినా క్షేత్రస్థాయిలో భక్తుల అభిప్రాయ సేకరణ తర్వాతే ఉంటుందని తాను ఈవోకి, జేసీకి తెలిపినట్లు చెప్పారు.గుడిలో కొబ్బరికాయలు కొట్టడం వలన కలిగే ఇబ్బందులు దృష్ట్యా దానిని బయటకి మార్చాలనే సూచన వచ్చిందని, అయితే భక్తుల సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూ ఆలయానికి సమీపంలోనే ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రూ.100ల టికెట్ రద్దు అవాస్తవం:రూ.100ల టికెట్‌ను రద్దుచేసినట్లు కొన్ని పత్రికల్లో(వార్త కాదు) వచ్చిన వార్తలును ఆయన ఖండించారు. ఈ టికెట్ యధాతదంగా కొనసాగుతుందన్నారు.ఆలయానికి త్వరలో పాలకమండలిని త్వరలో ఏర్పాటుచేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.అత్యవసర భక్తులు విదేశాల నుంచి వారికోసం రూ.500ల ప్రత్యేక దర్శనం ఏర్పాటుచేయాలనేది కేవలం ఒక సూచన మాత్రమేనన్నారు.దానిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు.బోర్డు ఏర్పాటు అనంతరం స్పష్టమైన విధానం రూపొందిస్తామన్నారు.రెండో ఘాట్ రోడ్డు నిర్మాణానికి కన్సెల్టెన్సీని నియమించినట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభమవుతాయన్నారు. భక్తుల బియ్యంతో నిమిత్తం లేకుండా నాణ్యమైన ప్యాకెట్ రైస్‌ను అన్నదాన కార్యక్రమానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు.ఆలయంలో పనిచేసే సిబ్బంది జీతాలు రూ.3200 నుంచి రూ.6400లకు పెంచుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. దేవాలయాల అభివృద్ధికి కూటమిప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పలు ఆలయాల్లో దూపదీపనైవేద్యాలకు ప్రభుత్వం రూ.10వేలు చెల్లిస్తుందని, ఇందుకు ముఖ్యమంత్రికి కృత్ణతలని ఎమ్మెల్యే ఇంటూరి అన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం, దామా మల్లేశ్వరరావు,టెలికాం డైరక్టర్ గుర్రం మాల్యాద్రి, తెదేపా నేతలు వలేటి నరసింహం,శనివారం మాల్యాద్రి,వేమూరి రాజా,కూడలి బాస్కర్‌రావు, కామినేని అషోక్,బెజవాడ ప్రసాద్,చుండి అక్కయ్య,ఆలయ అధికారులు మోహనరావు,ప్రసాద్,మధుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి



**మనుబోలు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** మనుబోలు మండలంలోని బద్దెవోలు కండలేరు వాగులో బద్దెవోలు గ్రామానికి చెందిన చల్లా చిన్న రమణయ్య 59 ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెందాడు. పోలీసులు కదనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం పశువులను మేతకి పొలానికి తోలుకొని వెళ్ళాడు. సాయింత్రం పశువుల మాత్రమే ఇంటికి వచ్చాయి.రమణయ్య రాకపోవడంతో వారి బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. శుక్రవారం వాగులో మృతదేహం బయటికి రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శివరాకేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి పోస్టు మార్టం నిమిత్తం గూడూరుకు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## డిప్యూటీ సీఎం ను కలిసిన నెల్లూరు వాసి చిన్నబాబు



**విడవలూరు, సెప్టెంబర్ 27 ప్రభాత వార్త:** డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం రామచంద్రాపురం పంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిన్న బాబు ఆయనను విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే ఓ జి సినిమా సూపర్ సక్సెస్ అని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి సుపరి పరిపాలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## అక్రమ మైనింగ్ కేసుల్లో అరెస్టులు సరే..

❖ మరి కొల్లగొట్టిన వందల కోట్ల రికవరి సంగతేంటి ❖ ప్రభుత్వం ఆ దిశగా ప్రత్యేక దృష్టి సారించాలి ❖ రుస్తుం మైన్‌లో జరిగిన క్వార్జ్ దోపిడిపై అసెంబ్లీలో ❖ సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త -వైద్యం** సర్వేపల్లి నియోజకవర్గంలోని రుస్తుం మైన్‌లో క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ వ్యవహారాన్ని గతంలోనూ సభలో ప్రస్తావించాం. ప్రభుత్వం చర్యలు చేపట్టింది. క్వార్ట్జ్ దోపిడికి పాల్పడిన వారిలో కొందరు అరెస్టు కూడా అయ్యారు. 2023 డిసెంబర్ 7వ తేదీన రుస్తుం మైనింగ్ నిర్వాహకులు హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవడంతో పాటు మైనింగ్ లీజు రెన్యూవల్ ప్రక్రియను లీడల్‌గా చేపట్టాలని కోర్టు ఆదేశించింది. డిసెంబర్ 16న నేను అక్రమ మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లి సత్యాగ్రహం చేపట్టాను. డిసెంబర్ 18న మైనింగ్ మాఫియా నాపైకి హిజ్రాలు, రౌడీలను దాడికి పంపించింది. అర్ధరాత్రి తర్వాత పోలీసులు నన్ను బలవంతంగా అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. డిసెంబర్ 21వ తేదీన నేను ప్రధాన మంత్రి కార్యాలయానికి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాను. అక్రమ మైనింగ్ కార్యకలాపాలు, క్వార్ట్జ్ నిల్వలు, ట్రక్కులు, ప్రొక్లెయిన్లు, బ్లాస్టింగ్ మెటీరియల్ జీపీఎస్ లోకేషన్‌తో సహా బయటపెట్టాను. ఇన్ని జరిగినా నన్ను అక్కడి నుంచి లిప్టు చేశారు. తప్ప అక్రమ మైనింగ్‌ను ఆపలేదు. జనవరి 1న డిప్యూటీ సెక్రటరీ టూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ధీరజ్ కుమార్ ఏపీ మైనింగ్ స్పెషల్ అడిషనల్ చీఫ్ సెక్రటరీకి లేఖ పంపారు. అక్రమ మైనింగ్ ఆపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించిన తర్వాత ఇక్కడ అక్రడ మైనింగ్ ఆగింది. క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ కేసులో అరెస్టు అయిన వారు బెయిల్‌పై బయటకు వచ్చారు. దోపిడికి గురైన వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ కు సంబంధించి రికవరీ మాత్రం జరగలేదు. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. క్వార్ట్జ్ అక్రమ మైనింగ్‌లో కీలక పాత్ర పోషించిన పెద్దమనిషి 87 రోజులు జైలులో ఉన్నాడు. 57 రోజులు కనిపించుండా పోయాడు. గతంలోనూ ఆయన నా కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయంటూ నకిలీ పత్రాలు సృష్టించి రెండు నెలలు పరారయ్యాడు. మొత్తంగా ఆయన 117 రోజులు కనిపించకుండా అజ్ఞాతంలో 87 రోజులు జైలులోగడిపాడు. ఇంతటి చరిత్ర కలిగిన వ్యక్తికి జగన్ రెడ్డి మేనత్త వరుసయ్యే ఆమె పీహెచ్‌డీ ప్రధానం చేసింది. మొత్తం 204 రోజుల అరణ్య వాసం, అజ్ఞాత వాసం రికార్డు సృష్టించిన ఆ పెద్దమనిషికి మరో డాక్టరేట్ ఇవ్వాలని కూడా నేను కోరుకుంటున్నాను. కేసుల నమోదు అరెస్టులు బెయిళ్లు ఆ తర్వాత కొన్ని సంవత్సరాల పాటు కేసులు జరుగుతున్నాయి. మాజీ సీఎం కేసులు 13 ఏళ్లుగా కొనసాగుతూనే ఉండటం చూస్తున్నాం. అక్రమార్కులు కొల్లగొట్టిన కోట్లాది రూపాయల ప్రజాధనం రికవరీ ఎలా జరగాలి. ఈ విషయంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించాలని మైనింగ్ శాఖ మంత్రిని కోరుతున్నాను. ఎవరి పాటికి వాళ్లు అక్రమ మైనింగ్‌తో ప్రజల సొత్తును కొల్లగొట్టుకుంటూ పోతే ఎలా. రుస్తుం మైనింగ్ లీజు రెన్యువల్ కాకుండా గత ప్రభుత్వం అడ్డుకుంది. కోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయలేదు. మైనింగ్ లీజు రెన్యువల్‌కు సంబంధించిన ఫైలు ప్రస్తుతం ప్రభుత్వంవద్ద ఉంది. బాధితుడికి న్యాయం చేయాల్సి బాధ్యత మన ప్రభుత్వంపై ఉంది.

## పొదలకూరులో నారాయణ అవుట్ రీచ్ క్లినిక్ ప్రారంభం



**పొదలకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలోని రాంనగర్ గేట్ సెంటర్ వద్ద శనివారం నారాయణ మెడికల్ కాలేజీకి సంబంధించి నారాయణ అవుట్ రీచ్ క్లినిక్‌ని నారాయణ ఆసుపత్రి అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లి దొరసానమ్మ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆపరేషన్ హెడ్ డి. రామారావు, పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణారెడ్డి, నారాయణ ఆసుపత్రి ఏజీఎం ఏ.సి. శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నారాయణ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. మల్లి దొరసానమ్మ మాట్లాడుతూ ఈ క్లినిక్ వద్ద సోమ, మంగళ, బుధవారాలు అన్నీ రకాల వ్యాధులకు పరీక్షలు చేయడం, అలాగే గురు, శుక్రవారాల్లో చిన్న పిల్లల ప్రత్యేక వైద్యులు వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. ఈ క్లినిక్‌ని ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశ్యం చుట్టు పక్కల ఉండే గ్రామాల వారికి జిల్లా కేంద్రానికి రాకుండా ఈ క్లినిక్ వద్దే మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రారంభించినట్లు చెప్పారు. ఈ వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకున్న సిఐ శివరామకృష్ణా రెడ్డి



**పొదలకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** దేవి శరన్నవరాత్రులు మహోత్సవం సందర్భంగా శనివారం పొదలకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివరామ కృష్ణా రెడ్డి వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంకు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా శాలువాతో ఘనంగా సత్కరించారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన



**పొదలకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** పొదలకూరులో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సోమిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాను తెలుగుదేశం పార్టీ నాయకులు, స్కిల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ అధికారులు ప్రారంభించారు. జాబ్ మేళాకు హాజరైన 254 మందికి పైగా యువత పాల్గొని 14 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 125 మందికి ఆఫర్ లెటర్ల విడుదల కొనసాగుతున్న స్క్రూటీనీ ప్రక్రియ మరికొందరికి అవకాశం లభించనున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గ యువత కోసం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకుల పిలుపునిచ్చారు. పొదలకూరు ప్రాంత ప్రజల తరఫున సోమిరెడ్డికి పీఏసీఎస్ అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు ధన్యవాదాలు తెలిపారు.

## జన్మదిన సందర్భంగా గిరిజనులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



**కావలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** విజయభారత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వై . కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కావలి వాస్తవ్యులు అలహరి వెంకటేశ్వర్లు, రాధికాదేవి దంపతుల కుమార్తె డాక్టర్ శశిమేఘన జన్మదినము సందర్భముగా కావలసినవీపంలోని కాలేరు గుంట గిరిజనుల మధ్య భారీ కేక్ కట్ చేసి అనంతరం భోజన పాకెట్స్,అరటిపండ్లు, బిస్కెట్ పాకెట్స్ ,పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు ఇటువంటి కార్యక్రమములకు ఆర్భాటా లు,వృధా వ్యయ, ప్రయాసలతో,డబ్బును దుర్వినియోగం చేయకుండాపేద, బడుగు, బలహీన, వర్గాల మధ్యన నిర్వహిస్తే ఎంతోఉపయోగకరముగ ఉంటుంది అని తెలియజేశారు. పుట్టినరోజు జరుకొంటున్న, అలహరి శశి మేఘనకు, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సిహెచ్. శారద, ధీరజ్ తేజ,వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్. బాష, మీకోసం సేవా సంస్థ, రాయపాటి దిలీప్ కుమార్, టి వి ఎస్ చారిటబుల్ ట్రస్ట్ తోట వెంకటేశ్వర్లు, టైమ్ టు హెల్ప్ నందిపాటి రమేష్, జాగో షేక్. జమీర్,జి .హరినాథ్,రాంప్రసాద్, కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆకట్టుకుంటున్న నవరాత్రి బ్రహ్మోత్సవాలు



**కావలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కావలి బృందావనం హౌసింగ్ కాలనీ లో వెలసి ఉన్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే విధంగా ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నవి. శ్రీ వెంకటేశ్వర స్వామి శనివారం ఉదయం కల్పవృక్ష వాహనము నందు సాయంత్రం సర్వభూపాల వాహనం నందు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. స్వామి వారి ఊరేగింపు పురవీధుల్లో ఎంతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా శ్రీ వెంకటేశ్వర నామ స్వరంతో మారు మోగింది.భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. బృందావనం కాలనీ మహిళలు చేసిన కోలాటం ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా ఆలయ కమిటీ బాధ్యతలు అన్ని వసతులు కల్పించడం జరిగింది.

## మార్కండేయపురం పాఠశాలలో విద్యార్థులకు బట్టలు పంపిణీ



**కావలి,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం,మార్కండేయపురం పాఠశాలలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు మరియు గ్రామస్తులకు బట్టలు,పండ్లు, తినుబండారాల పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. చెన్నక్రిష్ణయ్య మాట్లాడారు నిరుపేదల ప్రయోజనార్థం బట్టలు, పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేసిన ముజీబ్ అహ్మద్ మరియు కుటుంబ సభ్యుల దాతృత్వం మరువలేనిదని తెలియజే శారు. బట్టలను వితరణ చేసిన మరో దాత తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఉపాధ్యాయిని వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను అభినందించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఉపాధ్యాయులు ముజీబ్ అహ్మద్, చెన్న క్రిష్ణయ్యలు మాట్లాడారు విద్యార్థులు ఇష్టపడి కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థాయి నుండి అత్యున్నత స్థాయికి చేరుకుంటారన్నారు. పిల్లల చదువు పట్ల వారి తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలన్నారు. సెలవుల్లో గుంటలు,చెరువులు,సముద్రాల దగ్గరకి పిల్లలను వెళ్ళనీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం బాలబాలికల అభ్యున్నతి కోసం లక్షలాది రూపాయలు వెచ్చించి అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దాతలకు ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి మండల యుటిఎఫ్ అధ్యక్షులు ముజీబ్ అహ్మద్ కుటుంబ సభ్యులు, మేడికో నఫీస, మహీర్, అధిక సంఖ్యలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనలో నృసింహుని అన్న ప్రసాదానికి రూ.1,00,116 విరాళం



**పెంచలకోన(రాపూరు),సెప్టంబరు27ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి స్వామి వారి భక్తులు శనివారం రూ.1,00,116 విరాళాన్ని ఆందజేశారు. నెల్లూరు జిల్లా, పొదలకూరు మండలం, చాటగొట్ల గ్రామానికి చెందిన స్వామి వారి భక్తులు ముందుగా కోనకు చేరుకొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి అన్న ప్రసాదానికి విరాళాన్ని అన్నదాన సిబ్బందికి ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, ఆలయ సిబ్బంది నరసింహ తదితరులున్నారు.

## బాలకృష్ణ కను సైగ చేస్తే వైసీపీ చిల్లరగాళ్ళను తరిమి కొడతాం

– నుడా చైర్మన్ కోటంరెడ్డి హెచ్చరిక



**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త –వైద్యం :** నందమూరి బాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వైసీపీ నేతలను తరిమి తరిమి కొడతామని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. పైసాకు పనికిరాని నేతలందరూ బాలకృష్ణపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన దాంట్లో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి సైకో అనే సొంత పార్టీ నేతలే అంతర్గత సమావేశాలలో తిట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సైకో అనే పదానికి జగన్ వల్ల గుర్తింపు వచ్చిందన్నారు. జగన్ సైకో అని ప్రపంచంలో ఉండే తెలుగోళ్ళందరికి తెలుసన్నారు. బాలకృష్ణ మీద విమర్శలు చేసే పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీ గుడివాడ అమర్నాథ్ బండారం అందరికి తెలుసన్నారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు పేర్ని నాని, కొడాలి నాని, వంశీ, గుడివాడ అమర్నాథ్‌లు రహస్యంగా సమావేశమై మాట వాస్తవం కాదా..? అని ప్రశ్నించారు. జగన్ సైకోయిజం వల్ల రాజకీయ జీవితం నాశనం అయిందని మాట్లాడుకున్న మాట వాస్తవమే కదా అని కోటంరెడ్డి ప్రశ్నించారు. జగన్ కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని మీరు మాట్లాడుకోలేదా అని సూటిగా అడిగారు. బాలకృష్ణ డైరక్ట్ ఎదురుపడితే పేర్ని నాని, కొడాలి నాని, వల్లభనేని వంశీలు ప్యాంటులోనే పోసుకుంటారని విమర్శించారు. అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడినని అన్నీ నిజాలేనని, దానికి వైసీపీ నేతలు కుక్కల్లా మొరుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి కళాకారులని అవమానపరిచారని కోటంరెడ్డి అన్నారు. బాలకృష్ణ అసెంబ్లీలో ఏం మాట్లాడారో ఒక సారి గమనించండి రా గాడిదల్లారా అంటూ కోటంరెడ్డి మండిపడ్డారు. చిరంజీవిలాంటి పెద్ద హీరోలకు అపాయింట్‌మెంట్ ఇచ్చి.. ఇంటి బయటే కార్లు ఆపి, నడిపించిన ఇగోయిస్టులు సైకో జగన్ అని కోటంరెడ్డి అన్నారు. కానిస్టేబుల్ ను చూసి భయపడి బెడ్ రూమ్‌లోకి పరిగెత్తే కాకాణి కూడా బాలకృష్ణని తిడుతున్నాడని విమర్శించారు. పోలీసులకు బయపడి అజ్ఞాతంలోకి వెళ్లిన పిరికోడు కాకాణి అంటూ ధ్వజమెత్తారు. చిరంజీవి, పవన్ కుటుంబం అంటే బాలకృష్ణకి ఎంతో అభిమానం అని ఆయన చెప్పుకొచ్చారు. కూటమిలో చీలికలు తీసుకురావాలని వైసీపీ పెటియం బ్యాచ్ కుట్రలు చేస్తుందని, ఇది జరిగే పని కాదన్నారు. పేర్ని నాని, కొడాలి నానీలు యదవులని, బాలకృష్ణ కనుసైగ చేస్తే వాళ్ళ ఇల్లు వాళ్ళు భూమి మీద కూడా మిగలరని కోటంరెడ్డి హెచ్చరించారు. బాలకృష్ణ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో ఉండాలని, లేకపోతే ఒక్కొక్కడికి ఒళ్ళు హూనం చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. లోకేష్‌బాబుతో పెట్టుకుని వల్లభనేని వంశీ గతి ఏమైందో చూశారని, బాలకృష్ణతో పెట్టుకుంటే మీ బతుకులు అంత కంటే దయనీయంగా మారుతాయని కోటంరెడ్డి అన్నారు. బాలకృష్ణ జోలికి రావద్దని, ఆయన అభిమానులు ఆగ్రహం చూస్తే తట్టుకోలేరని కోటంరెడ్డి అన్నారు.

## విద్యుత్ సరఫరా అంతరాయం

**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త –వైద్యం :** విద్యుత్ భవన్, నెల్లూరు టౌన్ 28.09.2025, ఆదివారం33/11 కె.వి. కొండయపాలెం సబ్ స్టేషన్ నందు 11 కెవి అంబర్‌ఉడ్ ఫీడర్,33/11 కె.వి. పడారు పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని 11 కె.వి. సప్తగిరి ఫీడర్ నందు చెట్ల కొమ్మల తొలగింపు, ఏబి స్విచ్ రెక్టిఫికేషన్ పనుల కారణంగా అంబర్‌ఉడ్ స్కూల్, పాత కొండయ పాలెం, సప్తగిరికాలనీ,పడారుపల్లి పరిసర ప్రాంతాల్లో ఉదయం 08:30 నుండి మధ్యాహ్నం 12:00 వరకు విద్యుత్ సరఫరా నిలి పివేయడం జరుగుతుంది.వినియోగదారులు ముందస్తుచర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియచేస్తున్నాము.

## ఎల్ఆర్ అగ్రహారంలో పోషణమాసం



**జలదంకి,సెప్టంబర్27,ప్రభాతవార్త :** జలదంకి మండలం లింగరాజుఅగ్రహారం పంచాయతి అంగన్ వాడి కేంద్రంలో శనివారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్బంగ బాల్యదశ సంరక్షణ అన్న అంశంపై తల్లిదండ్రులకు కూలంకుషంగ వివరిం చారు. చిన్నారుల ఆరోగ్యం వారి పెంపుదలపై ప్రత్యేక శ్రద్దవహించి మెళుకవలు పాటించాల్సి న అవసరం తల్లులపై వుందని తెలియజేశారుపిల్లల విషయంలో ఎప్పటి కప్పుడు అప్రమత్తంగ వుండి మసలుకోవాలని కేంద్రనిర్వాహకురాలు మజ్ను తెలియజేశారు. అంతేకా కుండ ఆరోగ్యకరమైన అలవాట్లపై స్పష్టమైన అవగాహనతో వుండాలని పిలుపునిచ్చారు.పిల్లల్లో స్థూలకాయం నివారణపై తగు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.ముఖ్యంగ జంక్‌ఫుడ్స్‌కు పిల్లల్ని దూరంగ వుంచాలన్నారు.చక్కెర,నూనెల వినియోగం బాగ తగ్గించాలని తెలిపారు.ఈకార్యక్రమంలో తల్లులు, పిల్లలతో పాటు, గర్భవతులు పంచాయతి పరిదిలోని అంగన్‌వాడి కార్యకర్తలు సిహెచ్ నూర్జహాన్,ఎం ప్రమీల,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఇడి వ్యాన్ ద్వారా ఎయిడ్స్‌వ్యాధి నివారణకు అవగాహనా సదస్సు



**ఆత్మకూరు,సెప్టెంబరు27ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణా సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరులోని వివిధ గ్రామాల్లో ఎల్ఇడి వ్యాన్ ద్వారా ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా సార్డ్స్ ప్రతినిధులు మాట్లాడుతూ హెచ్ఐవి , ఎయిడ్స్ రాకుండాఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను తెలిపారు. అలాగే ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్షత చూపరాదన్నారు. ఎయిడ్స్, క్షయవ్యాధి సంబంధం గురించి , సుఖవ్యాధులు, చికిత్స ల గురించి తెలిపారు. ఎపిఎస్ఎసిఎస్ యాప్, టోల్‌ఫ్రీ నెంబర్ 1097గురించి తెలిపారు. చెడు వ్యసనాలకు, డ్రగ్స్‌వాడడం వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సార్డ్స్ సిబ్బంది సుస్మిత, సునంద, కవిత, నూర్జహాన్, సుగుణ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ వర్ధంతి వేడుకలు

– తోట సుధాకర్ ప్రసాద్ సేవలు స్ఫూర్తిదాయకం

– అల్లంపాటి విక్రమ సింహపురి వీర సింహం పుస్తకం ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ ఈ పేరు ఒక తరం రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక విశ్రాంత ఉద్యోగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పేరు. ఉద్యోగ సంఘ నాయకులుగా, రాష్ట్ర ఎన్జీవో సంఘ అధ్యక్షులుగా, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏపీ జేఏసీ రాష్ట్ర చైర్మన్‌గా ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వాలను ధిక్కరించి పోరాటాలు చేసిన ఉద్యమ వీరుడు. నెల్లూరు జిల్లా, కలువాయి మండలం కుల్లూరు గ్రామానికి చెందిన సుధాకర్ స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన కీర్తి కలిగిన వీరి కాంస్య విగ్రహాన్ని నెల్లూరు నగరం రెవెన్యూ భవన స్థలము నందు గత సంవత్సరం ఏర్పాటు చేయబడింది. ఉద్యోగుల సంక్షేమం కోసం ఉద్యమాల బాటలో పోరాడుతూ ప్రమాదవశాత్తు కారు ప్రమాదానికి గురై వీరు 2021 సెప్టెంబర్ 27వ తేదీన గుంటూరు సమీపాన మరణించడం జరిగింది.సింహపురి టైగర్ గా ఉద్యోగుల సంఘ నాయకుడిగా ఘన కీర్తి కలిగిన కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ వర్ధంతిని శనివారం నెల్లూరు నగరం రెవెన్యూ భవనం వద్ద ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీ జేఏసీ అమరావతి నెల్లూరు జిల్లా శాఖల సౌజన్యంతో వర్ధంతి సంస్మరణ సభను నిర్వహించడం జరిగింది. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జిల్లా రెవెన్యూ ఉద్యోగులు, ఏపీ జేఏసీ అమరావతిలోని సభ్య సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని కామ్రేడ్ సుధాకర్ ప్రసాద్ పోరాట పటిమను స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్ల నాగేశ్వరరావు, అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేష్‌లు పర్యవేక్షించడం జరిగింది. ఈ వర్ధంతి సభలో కామ్రేడ్ తోట సుధాకర్ ప్రసాద్ జీవిత చరిత్ర గురించి వారి సతీమణి కామాక్షి సుధాకర్ ప్రసాద్ రచించిన విక్రమ సింహపురి వీర సింహం (పుస్తకం పేరు) పుస్తకాన్ని ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజేఏసీ అమరావతి జిల్లా చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి, కో చైర్మన్ శరత్ బాబు, ఎపీజేఏసీ అమరావతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎద్ల నాగేశ్వరరావు, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, డ్రైవర్ల అసోసియేషన్ మాజీ చైర్మన్ చిరంజీవి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు వెంకయ్య, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కే డానియల్ పీటర్ రావ్, వెంకట్, ఆనంద్, రాపూరు తహసిల్దార్ నరసింహులు, సతీష్, అశోక్ కుమార్ మహిళా నాయకులు బాలకోటమ్మ, భాగ్యలక్ష్మితో పాటు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ముందుగా రేషన్ సరుకులు అందజేయాలి



**కొడవలూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను, వృద్ధులను గుర్తించి రేషన్ సరుకులు ప్రతినెల 25వ తేదీ నుండి డీలర్ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించడం జరిగిందని తద్వారా ప్రతి డీలర్ సరుకులు అందించడంతోపాటు సమయపాలన కూడా పాటించాలని స్థానిక తహసీల్దార్ కె. స్ఫూర్తిపూర్తి రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రేషన్ దుకాణం డీలర్లు సకాలంలో ప్రభుత్వం నుండి వచ్చే రేషన్ సరుకులను తప్పనిసరిగా అందించాలి, అదేవిధంగా మిగిలిన కార్డు లబ్ధిదా రులకు కూడా 1వ తేదీ సరుకులు అందజేయాలని తెలియజేశారు. డీలర్లు అవక తవకలకు పాల్పడితే పై అధికారులకు సమస్య తెలిపి వారి ఆదేశాలతో చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.

## పూర్తిస్థాయిలో విస్తరించిన 4జీ టెలికం సేవలు




**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** బీఎస్ఎన్ఎల్ 4 జీ టెలికం సేవలు దేశ వ్యాప్తంగా పూర్తి స్థాయిలో విస్తరించినట్లు బీఎస ఎన్ఎల్ నెల్లూరు డిప్యూటీజనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సాచురేషన్ ప్రాజెక్టు ద్వారా దేశంలో మారుమూల ప్రాంతాలకు సైతం 4 జీ సేవనలు అందుబాటులోకి వచ్చాయని ఆయన ఆ ప్రకట నలో వివరించారు. ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఒడిశాలలోని ఝర్సుగూడలో జరిగిన కార్యక్రమంలో మరికొన్ని మొబైల్ టవర్స్‌ను వర్చువల్‌గా ప్రారంభించారని తెలిపారు. దీంతో దేశంలో 97,500 బీఎస్ఎన్ఎల్ మొబైల్ టవర్స్ ద్వారా నాణ్యమైన 4 జీ సేవలు అందనున్నాయని వెల్లడించారు. ఇందులో భాగంగా ఏపీలో 10 గ్రామాలకు ఈ4జీ సేవలు అందుతాయని చెప్పారు. కాగా పిన్ల్యాండ్, స్వీడన్, సౌత్ కొరియా, చైనా తర్వాత స్వదేశీ టెలికం టెక్నాలజీలతో సేవలందించే ఐదోదేశంగా భారత్ నిలవనుందని తెలిపారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని 4 జీ సేవలు అందించే దేశంగా భారత్ నిలవనుందని ఆనందం వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్తులో 5 జీగా మారనుందని వెల్లడించారు. భారత టెలికాం రంగ సంస్థ, బీఎస్ఎన్ఎల్ త్వరలో సిల్వర్ జూబ్లీ వేడుకలకు సిద్ధమవుతుందని తెలియజేశారు.

## యూరియా అందుబాటులో ఉంది



**సీతారామపురం సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని మారంరెడ్డిపల్లి సొసైటీ కేంద్రంలో రైతులకు అందించేందుకు 13 టన్నుల యూరియా అందుబాటులో ఉందని సొసైటీ అధ్యక్షులు సోమన బోయిన రాజ శేఖర్ తెలిపారు.శనివారం ఆయన సొసైటీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సహకారంతో నెల్లూరు డిసిసిబి చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి చొరవతో సీతారామపురం మండలంలోని రైతులను యూరియా కొరత నుండిఆదుకునేందుకు 13 టన్నుల యూరియా సోమవారం నుండి పంపిణీకి సిద్ధంగా ఉందన్నారు.కేవలం 270 రూపాయాలతోయూరియాని రైతులకు అందించడం జరుగుతుందని అన్నారు. యూరియా కావలసిన రైతులు ఆధార్‌కార్డు ,పొలంపాస్ బుక్ జెరాక్స్‌లతో సోమవారం ఉదయం సొసైటీ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.రాష్ట్రంలో యూరియా కొరత ఉందని తప్పుడు ప్రచారాన్ని ప్రతిపక్షాలు మానుకోవాలని హితవు పలికారు.ఈకార్యక్రమంలో మండల జనసేన నాయకులు బోగినేని కాశీరత్తయ్య, మండల టిడిపి యూత్ కన్వీనర్ పసుపులేటి వికాస్ బాబు, జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి సింగాల నాగేష్ యాదవ్, టిడిపి బిసి సెల్ జిల్లా నాయకుడు తురకా వెంకటేశ్వర్లు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పిడుగు రమేష్, మండల టిడిపి నాయకులు జమ్మలమడుగు ఇస్రాయిల్,గంటేనే శేఖర్, తోట ఏడుకొండలు,సింగాల సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీలం వెంకట సాయి నిఖిత్ 14వ వర్ధంతి వేడుకలు



**ముత్తుకూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** నీలం మల్లికార్జున యాదవ్ కుమారుడు నీలం వెంకట సాయి నిఖిత్ 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని గీతామయి బాలభవన్‌లో పిల్లలకు, పెద్దలకు అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండలం తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి, తిరుమల రావు, శంకర్, ఈశ్వరయ్య, జనార్ధన్, శోభన్, గుంజి శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతి అందజేత



**దగదర్తి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :** దగదర్తి మండల ప్రాంతమైన దగదర్తి గ్రామంలో హైస్కూల్ నందు రాజశేఖర్ మెమోరియల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌లో దగదర్తి మండలంలోని టీమ్స్ అందరూ ఆడటం జరిగింది. ఈ రోజు ఫైనల్ గేమ్‌లో వడ్డీ వారియర్స్ గెలవడం జరిగింది. గెలిచిన వారికి మధు చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. క్రికెట్ చూసేదానికి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుంది



**కోవూరు,సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** సమాజంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబాలు బాగుపడతాయని సీహెచ్‌సీ సూపరింటెండెంట్ లీలావతి తెలిపారు. కోవూరులోని సీహెచ్‌సీలో శనివారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇటువంటి క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో కాన్పులు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. కాలినడక, యోగ, వ్యాయామం వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ మైనుద్దీన్, డాక్టర్ జ్యోతి ప్రభ, డాక్టర్ సౌమ్యారెడ్డి, డాక్టర్ శర్వాణి, డాక్టర్ సరోజ, డాక్టర్ హరిలత, ఆరోగ్య సిబ్బంది, ఉన్నారు.

## నివాళులర్పించిన మాజీ మంత్రి



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన సీనియర్ వార్డు సభ్యులు పచ్చిపాల సుధాకర్‌రెడ్డి ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు శనివారం ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి , రాష్ట్ర పీఏసీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, లీగల్ సెల్ నేత చెంచురెడ్డి, జిల్లా వైసీపీ యువజన విభాగం కార్యదర్శి సాయిరెడ్డి, పార్టీ నేతలు శ్రీధర్, జుబేర్, సుబ్బారెడ్డి, శివకుమార్‌రెడ్డి, గయాజ్, కె. ప్రసాద్, శ్రీనివాసులు, ఉన్నారు.

## రామాయణంలో కిష్కింద కాండకు ఒక ప్రత్యేకత



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** రామాయణ మహా కావ్యంలో కిష్కింద కాండకు ఒక ప్రత్యేకత సంతరించు కుందని సత్యానంద ఆశ్రమ ఉపాధ్యక్షులు పండితులు డాక్టర్ చీమకుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న సత్యానంద ఆశ్రమంలో శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీమద్‌రామాయణ ప్రవచన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరణ్యకాండలో అపహరించిన సీతాదేవి కిష్కింద కాండలో అన్వేషింపబడే ప్రయత్నం జరిగిందన్నారు. భక్తాగ్రేసుడైన హనుమంతులని ప్రవేశం ఈ కిష్కింద కాండలోనే జరిగిందని ఈ సందర్భంగా భక్తులకు వివరించారు. శ్రీరామ సుగ్రీవల స్నేహబంధం మరుపురానిదన్నారు. పాఠకులకు శోకము తొలగించి ఈ కిష్కిందకాండలో సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన రామాయణంలోని కిష్కిందకాండలోని పలు ఘట్టాలను భక్తులకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్థస్వామి, ఆస్థాన పండితులు అవధాని కోట రాజశేఖర్, శ్రీరామ తీర్థస్వామి, శ్రీ పురుషోత్తమ తీర్థ స్వామి, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.























## శ్రీ చండీ అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** రైల్వేరోడ్డులో వెలసి ఉన్న శ్రీకన్యకా పరమేశ్వరి దేవ స్థానంలో అమ్మవారి శరన్నవ రాత్రులు సాంప్ర దా యబద్ధంగా సాగుతున్నాయి. శనివారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులచే ఆలయ ప్రాం గణంలో లలితా సహస్రనామ పారాయణం ఘనంగా నిర్వహించారు. అమ్మవారు శనివారం శ్రీ చండీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా మద్దాలి సుదర్శనరావు-మహేశ్వరి దంపతులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్‌వెంకటేశ్వర్లు, ఎస్ రమేష్‌బాబు, మెంటా రమేష్, భక్తులు ఉన్నారు.

## మహా చండీ దేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** కోవూరు లోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్నశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవ స్థానంలోనవరాత్రి ఉత్స వాలు ఘనంగా సాగుతున్నాయి. శనివారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్‌శర్మ ఆధ్వ ర్యంలో పంచామృ తాభిషేకం, లలితా సహస్ర నామ పూజా కార్యక్రమాలనుభక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం అమ్మవారు మహా చండీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు. పూలం గిసేవ, పల్లకి సేవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా హై దరాబాద్‌కు చెందిన కనుమర్ల పూడి భువనేశ్వరరావు-పద్మజ, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్‌రెడ్డి, ఉన్నారు.

**- నేడు చండీ హోమం** ఆలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం మూడు గంటల నుంచి చండీ హోమం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ధర్మకర్తలు ఆలూరు అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## శ్రీరాజరాజేశ్వరి దేవి అలంకారంలో నాగవరపమ్మ



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి యున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ప్రాత: కాల మునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజ లను ఘ నంగా నిర్వహించారు. శనివారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా జంగం వీధి , పూలతోట వీధి గ్రామస్తులు వ్యవహరించారు. ఈ ఉత్స వాల్ని పుర స్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. మేళాతాళాలు మంగళవాయిద్యాలతో కార్యక్రమం కొనసాగింది. అన్నప్రసాద వితర ణ కార్యక్రమాన్ని ఆధ్వర్యంలోచేపట్టారు. ఆలయ ఉత్సవ నిర్వహణకమిటీ అత్తిపల్లి శివప్రసా ద్‌రెడ్డి, ఒబ్బారెడ్డి మలికార్జున్‌రెడ్డి, న్యాయవాదిప్రసాద్, ఉన్నారు.

## కల్పవృక్ష వాహనంపై విహరించిన శ్రీవారు



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** శ్రీవారి వార్షిక బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. స్వామివారు రోజుకో వాహన సేవలో పాల్గొని మాడ వీధుల్లో తిరుగుతూ భక్తులను కనులవిందు చేస్తున్నారు. శనివారం ఉదయం కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సేవలో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశంతిరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు మంచి జరగాలని ఆదేవదేవుని కోరుకున్నారు. క్షీరసాగర మదనంలోపాల సముద్రంలో ఉద్భవించిన దివ్యమైన వృక్షం ఈ కల్పవృక్షం అని , కోరికలుతీర్చే వాహనంగా ఈకల్పవృక్షాన్ని భక్తులు భావిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## సాంప్రదాయబద్ధంగా విష్ణుసహస్రనామ పారాయణం



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్ధి వారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చాముండేశ్వరి మహాదేవి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఆల యాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించా రు. చాముండేశ్వరి దేవాలయ ప్రాంగణంలో దసరా ఉత్సవాలను పురస్కరించు కుని మహిళా భక్తులు విష్ణు సహస్రనామ పారాయ ణాన్ని అమ్మవారి అష్టోత్తర పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా చేపట్టారు. ఆలయానికి వచ్చే భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాంగ సంక్షేమ అధ్యక్షులు పిచ్చిక మధుసూద న్‌రావు, ప్రధాన కార్యదర్శి భువనగిరి మల్లికార్జునరావు, సభ్యులు, భక్తులు ఉన్నారు

## విశేష నవరత్నాల అలంకారంలో చాముండేశ్వరి దేవి



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్ధి వారి వీధిలో వెలసి ఉన్న శ్రీ రామలింగ చాముండేశ్వరి మహాదేవి దేవస్థానంలో శనివారం దసరా ఉత్స వాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు అమ్మవారు విశేష నవరత్నాల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పిచ్చిక రమణయ్య వారి సోదరులు, ముదిరి రామ్మూర్తి-రమాదేవి, సప్పరపు శివప్రకాష్- నాగమణి దంపతులు వ్యవహ రించారు. ఆలయ ప్రధాన అర్చకులు పట్టిపల్లి రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ అధ్యక్షులు పిచ్చిక మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి భువనగిరి మల్లికార్జునరావు, సభ్యులు, భక్తులు ఉన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి పుష్పాలు సమర్పించిన తటవర్తి దంపతులు



**కావలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం కావలి బృందావనం హౌసింగ్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్స వాలు అంగరంగ వైభ వంగా ఎంతో భక్తి శ్రద్ధ లతో జరుగుచున్నవి. ఈ సందర్భంగా శనివారం శ్రీ వెంక టేశ్వర స్వామి కల్ప వృక్ష వాహన విశేషాలంకారమునకు అవసరమైనటువంటి పు ష్పాలను కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్త రమేష్ దంపతులు ఆలయ మర్యాదలతో, మంగళ వాయిద్యాలతో స్వామివారికి సమర్పించడం జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరి గింది. ఈ పుష్పాలతో స్వామివారిని అలంకరించి పురవీధుల్లో ఊరేగించడంజరిగింది. భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది. ఆ ప్రాంతమంతా శ్రీ వేంకటేశ్వర స్వామి నామ స్వరంతో మారుమ్రోగింది.

## వైభవంగా చండీ హోమం



**కోవూరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** కోవూరులోని పాటూరురోడ్లో వెలసి ఉన్న శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారి మం దిరంలో శనివారం చండీ హోమం మహా యజ్ఞ కార్యక్రమాన్ని.. సాంప్రదాయ బద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చ కులు మనోహర్ స్వామి ఆధ్వర్యంలో. ఆలయ నిర్మాణ ధర్మకర్తలు ఆలూరు కు టుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఈ చండీ హోమం కార్యక్రమంఘనంగా నిర్వహిం చారు. ఈ హోమం కార్యక్రమంలో చుట్టు పక్కల ప్రాంతానికి చెందినమహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ హోమ కార్యక్రమాలు పాల్గొన్న మహిళ భక్తులందరికీ ఆలయ ధర్మకర్తలు ప్రసాద వితరణ పూజా వస్తువులను అందజేశారు. ఆలయ నిర్మాణ ధర్మకర్తలు ఆలూరు శ్రీనివా సులు రెడ్డి ఆలూరు అనిల్ కుమార్ రెడ్డి డాక్టర్ ఆలూరు స్వరూప్ కుమార్ రెడ్డి. కుటుంబ సభ్యులు రుత్వికులు శేఖర్ స్వామి సతీష్ స్వామి పాల్గొన్నారు

## భండాసుర వధ అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమ ల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడు కలలో భా గంగా శనివారం శ్రీకామాక్షితాయి అమ్మ వారు భండాసుర వధ అలంకా రంలో భక్తు లకు దర్శనమిచ్చారు. ఉదయం పుణ్యాహ వచనం ,కలశపూజలు, రాత్రి సామూహిక కుంకుమార్చన, మహానవావరణ పూజ నిర్వహించారు. శ్రీదేవిశరన్న వరాత్రులు సందర్భంగా ఏర్పాటుచేసిన సాం



స్కృతిక కార్య క్రమాలు, కోలాట నృత్య ప్రదర్శన, విద్యుత్, దీపాలంకరణ భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తుల సౌకర్యార్థం దర్శన క్యూలైన్లు ,త్రాగునీరు, అన్నప్రసాదవితరణ, శానిటేషన్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశా రు. కార్యక్రమాలను ఆలయ ఇఒఆర్యభూమి శ్రీనివా సులు రెడ్డి పర్యవేక్షించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ట్రాన్స్‌కో ఎస్ఈని సత్కరించిన తెలుగునాడు



**కోవూరు, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :** జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈగా బాధ్యతలు స్వీకరించిన కె. రాఘవేంద్రను శనివారం తెలుగునాడు డిస్కం అధ్యక్షుడు నెల్లూరు సర్కిల్ రీజనల్ కార్యదర్శి ఎం. రమేష్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో, పుష్ప గుచ్ఛంతో అభినందించారు. కొన్ని విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎన్ఏవీ ప్రసాద్, ఉపాధ్యక్షులు కోవూరు డివిజన్ కార్యదర్శి కెఎల్‌వీ ప్రసాద్‌రావు , అధ్యక్షులు సురేష్, నెల్లూరు సర్కిల్ పరిధిలోని గూడూరు, ఆత్మకూరు, నెల్లూరు డివిజన్ అధ్యక్షులు , కార్యదర్శులు , తదితరులు ఉన్నారు.

## కావలి శివాలయంలో శ్రీ స్కందమాత దేవి అలంకారం



**కావలి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:** కావలి శివాలయంలోని శ్రీ దుర్గ భ్రమ రాం బా సమేత మల్లేశ్వర స్వామి వారి దేవ స్థానము నందు శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా శనివారం శ్రీ స్కంద మాత దేవి అలంకారంలో భక్తులకు దర్శ నం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చ కు లు శశిధర్ గురుకుల్ అ మ్మవారిని ప్రత్యే కంగా అ లంకరించి భక్తు లకు కనువిందు కలిగించారు. ఉద యం నుండి సాయం త్రంవరకు అభిషే కోత్స వములు, నవకలశార్చన, జపము, నవావర్ణార్చన, రుద్ర హోమము, ధా న్యా హోమము, బలిహరణ తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆ లయ ఈవో అరవ రాధాకృష్ణ, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట కృష్ణ మోహన్‌లు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## జెడ్పీ కారుణ్య నియమాకాలు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఈరోజు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 8 మందికి కారుణ్య నియామకాల ద్వారా జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ మరియు జడ్పీ సీఈవో జె మోహన్ రావు చేతుల మీదుగా నియమాక పత్రాలు అందజేసారు. పై నియామక పత్రాలు సహకరించిన జడ్పీ చైర్మన్‌కి జెడ్పి సీఈఓ ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య, వి. దేవ ప్రసన్నకుమార్ కృతజ్ఞతలు తెలియజసుకున్నారు. పరిపాలన అధికారులు ఎన్వి రవికుమార్ ఎన్వి సుబ్రహ్మణ్యం ఎస్.కె ముజీబ్, కె భీమ్ రెడ్డి, ఎస్ కే మాభాష తదితరులు పాల్గొన్నారు.

## లైవ్ స్టాక్ గ్రౌండింగ్ పై కన్వర్జెన్సీ సమావేశం




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** శనివారం డిఆర్‌డిఏ సమావేశం మందిరంలో ఎన్‌స్పీ పీ జెనరేషన్‌లో భాగంగా లైవ్ స్టాక్ గ్రౌండింగ్ పై కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్‌డిఏ నాగరాజ కుమారి, జాయింట్ డైరెక్టర్, పశు సంక్షేమ శాఖ రమేష్ నాయక్ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. డిఆర్‌డిఏపిడి నాగరాజ కుమారి మాట్లాడుతూ జీవనోపాదుల కల్పనలో భాగంగా పొదుపు మహిళలు వారికి కావలసిన పాడి గేదెలు, ఆవులు, చూడి పశువులు, గొర్రెలు, మేకలను కొనుగోలు కొరకు ఎంసిపి జనరేషన్లో నమోదు చేసుకుని ఉన్నారని. లైవ్ స్టాక్ సెక్టార్‌లో వారికి నచ్చిన జీవనోపాధిని నమోదు చేసుకోవడం జరిగిందని దానికి అనుగుణం గానే గ్రౌండింగ్ జరుగుతుందని వివరించారు. పాడి పశువుల కొనుగోలుకు కావలసిన సమాచారాన్ని మండల ఏపీఎంలు వారి మండలాలలో కన్వర్జెన్స్ సమావేశాన్ని నిర్వహించి మహిళా సభ్యులకు తెలియజేయాలని ఈ వస మావేశంనకు పశుసంవర్ధక శాఖ సిబ్బందిని సమన్వయపరచుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెరటి కోళ్ల యూనిట్లను పొదుపు సభ్యులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. కోళ్ల పెంపకంలో మెలుకువలు తెలియపరిచారు. పశుసంవర్ధక శాఖ నుండి జాయింట్ డైరెక్టర్ నెల్లూరు, కావలి, కందుకూరు డివిజనల్ల నుండి డిప్యూటీ డైరెక్టర్లు విపిసి డిప్యూటీ డైరెక్టర్ ఏరియా వెటర్నరీ హాస్పిటల్స్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్లు, పశువైద్య సహాయ శస్త్రచికిచ్చులు, డిపిఎం లైవ్ స్టాక్, డిపిఎం ఎల్‌హెచ్, ఏపీఎంలు మొదలైన వారు ఈ సమావేశానికి హాజరైయ్యారు.

## ధ్యానం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుతో ఆర్‌పీఐ హర్షం



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** ఎడగారులో రైతులు నష్టపోకుండా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా ధ్యానం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత సోమవారం ఆర్‌పీఐ పార్టీ నేతలు ఎస్‌కే మాబు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన అధికారులు సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. దీనిపై ఆర్‌పీఐ పార్టీ హర్షం వ్యక్తం చేసింది. ఈ విషయంపై వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ పి.సత్యవాణి ఆర్‌పీఐ నేతలతో మాట్లాడారు. మీ వినతిపత్రాన్ని పరిశీలించి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె వారికి తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ధృవపత్రాన్ని ఆర్‌పీఐ నేతలకు అందజేశారు. దీనిపై ఆర్‌పీఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే మాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం రైతుల కష్టాన్ని దోపిడికి గురి కాకుండా చూడాలని విన్నవించుకున్నామని దీనిపై సకాలంలో స్పందించిన అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆర్పిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టపు రంగారావు, ఉపాధ్యక్షులు దుంపల సుబ్బారావు, బత్తల మధుసూదన్, నంబూరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి అలంకారంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు



**నెల్లూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** విద్య శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శనివారం శ్రీ కన్యకాప రమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శ్రీ గాయత్రి అలంకారంలో భక్తులను కనువిందు చేశారు. మూలవర్లకు ముత్యాల చీరతో అలంకారం పూలంగి సేవ పూజా కార్యక్రమాలు జరిగాయి. దేవస్థానం చైర్మన్ కోటగురుబ్రహ్మం దేవస్థానం కార్యనిర్వాహక అధ్యక్షులు శేగుషణ్ముఖరావుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పేటేటి షణ్ముగ వారిచే కీబోర్డు ప్రదర్శన భారతి సంగీత విద్యాలయం అధినేత్రి రమాదేవి ఆధ్వర్యంలో వారి శిష్య బృందం సంగీత విభావరి వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా యేల్చూరి శ్రీనివాసరావు లక్ష్మీ కుమారి వారి కుటుంబ సభ్యులు కొన గళ్ళ శ్రీనివాసులు సుభాషిని వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాధికారి ఒమ్మిన జనార్దన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మునగా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎంపీ ఆంజనేయులు కమిటీ సభ్యులు రాజా హజరత్‌బాబు, వాయుగుండ్ల బ్రహ్మయ్య, కొల్లిపాకుల సురేష్‌బాబు, తన్నీరు కిషోర్‌కుమార్, పొడమాల రమేష్, దర్శి వెంకట జయప్రకాష్, చాటకొండ వెంకటేశ్వర్లు, ఫైడా కృష్ణప్రియ తదితరులు

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన చేనేత కార్మిక నాయకులు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఐ.ఏ.ఎస్‌ని చేనేత కార్మిక నేతలు అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ కంచి జ్ఞానేంద్ర, పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్ తాళ్ళ నరసింహస్వామి, చేనేత విభాగం జిల్లా కన్వీనర్ ఆశం సురేష్, కార్తీక్ కలిశారు. జిల్లా కలెక్టర్‌కి శాలువ కప్పి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారి సమస్యల గురించి కలెక్టర్‌కి తెలియచేశారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని వారికి హామి ఇచ్చారు.

## కాత్యాయని దేవి అలంకారంలో ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



**బుచ్చి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని కాశీపాళెంలో కొలువైవున్న శ్రీ ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న శరన్న వరాత్రి వేడుకలలో భాగాంగా అమ్మవారు కాత్యాయనిదేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. అమ్మవారిని పరిమళ పుష్పాలతోఅలంకరించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా యేల్చూరు వెంకట సురేష్‌బాబు, వరలక్ష్మీ వ్యవహరించారు. అమ్మవారికి అత్యంత సుందరంగా పూలంగి సేవ నిర్వహించారు. శ్రీసౌందర్యలహరి వారిచే కోలాటం నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ అధ్యక్షులు బండారు వేణుగోపాల్ శ్రేష్ఠి, దేవస్థానం పాలక వర్గ సభ్యులు గౌరవ అధ్యక్షులు సరాబు సీతయ్య, మొగళ్లూరి వెంకటశేషయ్య, తిరివీధి రాధా కృష్ణయ్య, అధ్యక్షులు బండారు వేణుగోపాల్, ఉపాధ్యాక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, చిన్ని వెంకట రమణయ్య (సివిఆర్) కార్యదర్శి సరాబు వెంకట నాగేశ్వంరావు, సహాయ కార్యదర్శులు కూరపాటి శశికుమార్, బల్లాని వెంకటరామయ్య, కోశాధికారి అమర్తలూరు రాజా రమేష్, ఉపకోశాధికారి సరాబు నాగేంద్ర ప్రసాద్ ,కమీటి సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ఐఐఎల్ఎఫ్ ప్రతినిధుల వేధింపులు

### - పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**ఆత్మకూరు, సెప్టెంబరు27, ప్రభాతవార్త :** ఆత్మకూరులోని బైపాస్‌రోడ్డులో ఉన్న ఐఐఎల్ఎఫ్ ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధులు వేధించడంతో ఆత్మకూరు మున్సి పల్ పరిధిలోని నరసాపురంకు చెందిన మలబండి మాలకొండయ్య శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే నాలుగు సంవత్స రాల క్రితం మాలకొండయ్య 6లక్షల రూపాయలు లోను తీసుకున్నాడని నాలుగు సంవత్స రాలు సక్రమంగా వాయిదాలు చెలిస్తూ మూడు నెలలుగా ఆర్థికపరిస్థితి సక్రమంగా లేక వాయిదాలు చెల్లించలేదన్నారు. దాంతో ఫైనాన్స్ వారు ఇంటికి తాళంవేయడానికి రావడంతో మనస్థాపానికి లోనై శుక్రవారం మాలకొండయ్య పురుగుమందు తాగాడు దాంతో చికిత్సకై ఆత్మకూరులోని ప్రవేటు వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారని వైద్యులు తెలిపారు. పోలీసులు విచారిస్తున్నారు.

## సంతోషరావుని మర్యాదపూర్వకంగా కలిసిన రాఘవేంద్ర



**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** -వైద్యం విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెం డింగ్ ఇంజనీర్‌గా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన కే.రాఘవేంద్రం ఈ రోజు తిరుపతి కార్పొరేట్ ఆఫీసర్‌లో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కే.సంతోషరావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఎండీ కష్టపడి పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆల్‌ది బెస్ట్ చెప్పడం జరిగింది. అలాగే చీఫ్ జనరల్ మేనేజర్ పీ అండ్ ఎంఎం జానకిరామ్‌ని, డైరెక్టర్ ఫైనాన్స్(ఎఫ్ఏపీ)రామ్ మోహన్‌ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ శ్రీ శ్రీధర్ పాల్గొన్నారు.

## లలితత్రిపుర సుందరి దేవి అలంకారంలో రాజరాజేశ్వరి దేవి



**బిట్రగుంట సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావు పేట లోని రాజరాజేశ్వరి దేవిని లలిత త్రిపుర సుందరిదేవి శనివారం అలంకరణ చేసారు. నవరాత్రి ఉత్స వాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసదాలు అందజేశారు

## ఎన్ఎల్ఎన్ కిరణ్ కుమార్‌కి సివిల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్



**నెల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త** నెల్లూరు పోస్టల్ కాలనీకు చెందిన నున్నా లక్ష్మీనర సింహా కిరణకుమార్ సివిల్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ సాధించారు. ఎస్‌వి యూనివర్సిటీ ప్రొఫెసర్ ఐవీ రమణారెడ్డి పర్యవేక్షణలో స్ట్రెంగ్త్ అండ్ డ్యూరెబిలిటి ఆఫ్ ఫ్లయాష్ బెస్ట్ సెల్ఫ్ కంప్యాక్ట్ ఇంగ్ జీవో పాలిమర్ కాంక్రీట్ విత్ ది అడిషన్ ఆఫ్ నానోసిలికా అనే అంశంపై పరిశోధన చేసి పత్రాలను సమర్పించడంతో ఆయ నకు యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ప్రధా నం చేశారు. ఈ పరిశోధనలో భాగంగా ఫ్లైయాష్ ఆధారిత జియోపాలిమర్ కాంక్రీట్ అనేది సాంప్రదాయ పోర్లాండ్ సిమెంట్‌కు ప్రత్యామ్నాయంగా అభివృద్ధిచేయబడిన పర్యావరణ హితమైన కాంక్రీట్, దీని తయారీలో ఫ్లైయాస్( ఒక పారిశ్రామిక వ్యర్థం), ప్రధాన బైండింగ్ మెటరియల్‌గా ఉపయోగించబడుతుంది. దీనిలో సెల్ఫ్ కాంపాక్టింగ్ లక్షణాలు కలిపినప్పుడు, అది ఆటోమేటిక్‌గా తనకు తానే కాంపాక్ట్ అవుతుంది. అంటే శ్రమ అవసరంలేకుండా కూర్చిపోతుందనితెలిపారు. డాక్టరేట్ ప్రకటించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. తనకు అన్ని విధాలుగా సహాయ సహకా రాలు అందించిన అధ్యాపకులకు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యు లకు, ప్రత్యే కంగా గైడ్ అయినటువంటి ప్రొఫెసర్ ఐవీ రమణారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.